# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

మే : 04 ఆదివారం సంపుటి : 29 సంచిక : 103




## దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే జైలుకే

– ఎస్పై శివబసవరాజు

2లో

## నియోజకవర్గానికి నాబార్డ్ నిధుల నుండి

# రూ.7 కోట్ల నిధులు మంజూరు



– ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నిరంతర కృషి ఫలితం

అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 3): గిద్దలూరు నియోజక వర్గంలో పలు గ్రామాలకు మధ్య ఉన్న ప్రధాన రహదారులు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకుండా తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ రహదారులపై రాళ్లు బయట పడిపోయిన పరిస్థితులు నెలకొనడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల మధ్య రవాణా నిలిచిపోవడం, వానాకాలంలో రాళ్లు తేలిన మార్గాలు ప్రయాణానికి అసాధ్యంగా మారడం లాంటి సమస్యలపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం కలగలేదు. అయితే కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నిరంతర కృషి చేసి గిద్దలూరు నియోజకవర్గానికి నాబార్డ్ నిధుల నుండి రూ. 7 కోట్ల నిధులు మంజూరు చేయించారు. మంజూరైన

2లో

# అవినీతికి పునాది

## మహాత్మా గాంధీ ఉపాధి...!



- ఆ లేడీ బాస్ చెప్పిందే వేదం
- వారానికి 60 వేలకు ఒప్పందం కుదుర్చుకున్న వైనం..
- 30 వేలు ఆల్రెడీ చెల్లించారు... మిగతా పేమెంట్ ఇస్తే పేమెంట్ చేస్తా..


అగ్ని న్యూస్,మార్కాపురం (మే 3): మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అవినీతికి పునాదిగా మారింది. ఒక వారానికి 60 వేలకు ఒప్పందం కుదుర్చుకుని 30 వేల రూపాయలు ఆల్రెడీ చెల్లించారు. మిగతా పేమెంట్ ఇస్తే నే మీ పేమెంట్ చేస్తానని హుకుం ఆ అధికారి జారీ చేసారు. వసూలు చేసిన నగదులో పై అధికారులకు ఎంత ? ఆమెకి ఎంత? అనేది తేలాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకు

2లో

## ప్రతి కార్యకర్త కు

# అండగా ఉంటా

– ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మే 3): నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి ముందుంటానని రాష్ట్ర అధికారప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

8లో

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం




– రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించిన మంత్రి డోలా

అగ్ని న్యూస్, ఒంగోలు (మే 3): ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. రెవెన్యూ సమస్యలపై జిల్లా లోని మర్రిపూడి లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి పిర్యాదు పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి,

2లో

## దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే జైలుకే

మొదటి పేజీ తరువాయి ..

అగ్నిన్యూస్,త్రిపురాంతకం(మే3): ఎవరైనా ప్రజలు దేశానికి వ్యతిరేకంగా,దేశ సమగ్రతను దెబ్బ తీసేవిధంగా ఎవరైనా పోస్టులు పెట్టిన,వ్యాఖ్యలు చేసిన వారిపై ఇదే విధంగా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్రిపురాంతకం ఎస్సై శివ బసవరాజు తెలిపారు. మండలం లోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎనిబేర నతానియేలు అనే వ్యక్తి భారతదేశానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ పొగుడుతూ సోషల్ మీడియా గ్రూపులో కామెంట్ చేశాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి మార్కాపురం ఏజేఎఫ్సీఎం కోర్టులో హాజరు పరచగా జడ్జిగారు అతనికి 14 రోజులు రిమాండ్ ఇవ్వటం జరిగింది. కావున ప్రజలు యువకులు, సోషల్ మీడియాలో దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టరాదని జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్సై హెచ్చరించారు.

## నియోజకవర్గానికి నాబార్డ్ నిధుల నుండి రూ.7 కోట్ల నిధులు మంజూరు

మొదటి పేజీ తరువాయి ..

రహదారుల వివరాలు నాగులవరం గ్రామం నుండి వెలగలపాయ గ్రామం వరకు, అర్ధవీడు మండలం రహదారి పొడవు 3.50 కి.మీ మంజూరైన నిధి రూ. 1.50 కోట్లు, ఎర్రబాలెం గ్రామం నుండి మోహిద్దీన్పురం వరకు, కంభం, అర్ధవీడు మండలాలు రహదారి పొడవు 4.10 కి.మీ మంజూరైన నిధి రూ. 1.50 కోట్లు,సీతారామపురం నుంచి కొనపల్లె వరకు (జాతీయ రహదారి చేరిక) బెస్తవారిపేట మండలం రహదారి పొడవు 19.11 కిమీ మంజూరైన నిధి రూ.4.00 కోట్లు మంజూరయ్యాయి.

## అవినీతికి పునాది మహాత్మా గాంధీ ఉపాధి...!

మొదటి పేజీ తరువాయి ..

ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేస్తే పేదలకి కడుపు నిండుతుందో లేదో కానీ అధికారులకు కడుపు నిండుతుందని ఇట్లే అర్థమవుతుంది. ఈ వ్యవహారం ఎక్కడ అని అనుకుంటున్నారా! మార్కాపురం మండలం లోని గజ్జలకొండ గ్రామపంచాయతీలో టెక్నికల్ అసిస్టెంట్ లీలలు. ఆమె గతంలో పనిచేసిన గ్రామ పంచాయతీలలో కూడా ఇదే పరిస్థితి అధికారులను లెక్క చేయదు సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఫారం ఫండ్ విషయంలో ఎస్టిమిషన్ వేయడం పేమెంట్ కు రెడీ చేయడం వంటి పరిస్థితి చూసాము. ఆమె పైన అధికారులు ఆమెకు చెప్పాలంటే భయభ్రాంతులకు గురయ్యేవారు. ఎందుకు అంటే ఏపిడి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ తన భర్త అని చెప్పుకుంటూ కార్యాలయంలో కాస్త హడావుడి చేస్తూ ఉంటుంది.ఆ నోట ఈ నోట విషయం వెలుగులోకి వచ్చింది.మరి ఈ అధికారిని పై జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం..!

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి ..

ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, అమరావతి పున : ప్రారంభ సభకు వచ్చిన జన సంద్రోహం చూసి వైసీపీ నేతలకు కళ్ళు బైర్లు కమ్మాయన్నారు. రూ.49 వేల కోట్ల పనులతో అమరావతికి పునరుజ్జీవం ప్రధాని మోదీ సహకారం సీఎం చంద్రబాబు విజన్ తో ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి, అమరావతి, పోలవరం నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారనున్నాయన్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు



అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 3): రాచర్ల మండలం అచ్చంపేట గ్రామంలో రామయోగి స్వామి వారి తిరుణాళ్ళ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సోదరునికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పూలమాల శాలువా వేసి మేళాతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు కటికె యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయులనే నియమించాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(మే3):ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయులనే నియమించాలని శనివారం మార్కాపురం విచ్చేసిన ఎమ్మెల్సీ, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ఇన్చార్జ్ అయిన ఎం. ఏ. షరీఫ్ ను రాష్ట్ర ఉర్దూ ఉపాధ్యాయ సంఘం (రూట) నాయకులు కలిశారు. ప్రస్తుతం జరుగుతున్న రేషనలైజేషన్ ప్రక్రియలో ఉర్దూ ఉపాధ్యాయులు, ఉర్దూ స్కూల్ ల సమస్యలపై విన్నవించుకున్నారు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో కేవలం ఉర్దూ ఉపాధ్యాయులే ఉండాలని కోరారు. ఉర్దూ మీడియం స్కూల్ లలో తెలుగు ఎస్జీటీ అవసరం లేదు. ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా ఉర్దూ ఎస్ జి టి మాత్రమే కొనసాగించాలి. 6,7,8 తంగతులకు కోసం ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్స్ ను నియమించాలి. ఉర్దూ సెక్షన్ లాంగ్వేజ్ పోస్టులు యధావిధిగా కొనసాగించాలి. ఇంగ్లీష్ మీడియం హైస్కూల్స్ లో ఉర్దూ ఎస్ ఏ పోస్టులు కొన్ని చోటా సర్ ప్లస్ గా చూపించారు.ఉర్దూ ఎస్ ఏ పోస్టులు యధావిధిగా కొనసాగాలి.ఉర్దూ స్కూల్ ల, ఉర్దూ పోస్టులకు సంబంధించిన క్యాడర్ స్ట్రెంత్ ఏర్పాటు చేయడంలో ఉర్దూ డి.ఐ సహకారంతో, వారి సలహాలు సూచనలతో ముందుకు సాగాలనీ కోరారు. జిల్లాలోని ఉర్దూ పోస్టులు రేషనలైజేషన్ లో తొలగిపోకుండా సర్ ప్లస్ నుంచి ఉర్దూ పోస్టులను కాపాడాలని కోరారు. పై సమస్యలన్నింటిపై ఎంఎ షరీఫ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట జిల్లా అధ్యక్షులు షేక్ అన్వర్ భాషా,అష్రాఫ్ అలి,ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి వహీద్ఖాన్ పాల్గొని వినతి పత్రం సమర్పించారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం




అగ్నిన్యూస్,మార్కాపురం(మే3):స్థానిక రాజ్యలక్ష్మి నగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు 2026 విద్యా సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ నాగమల్లీశ్వరి తెలిపారు. మూడో తంగతిలో ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓ సి లకు 1 చీటు చొప్పున ఖాళీగా ఉన్నాయని తెలిపారు అలాగే నాలుగో తరగతి నుండి ఏడవ తరగతి లోని సీట్లకు ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు మరిన్ని వివరాలకు 83339 25183, 7780643240 లను సంప్రదించాలని కోరారు.

## పొగాకు కు గిట్టుబాటు ధర కల్పించాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 3): పొగాకు కు గిట్టుబాటు ధర కల్పించాలనీ రైతులు డిమాండ్ చేశారు.ఆరుగాలం పొగాకు పండించిన అన్నదాతలైన తాము నష్టపోతున్నామని,గత ఏడాదితో పోల్చుకుంటే  పొగాకు సాగు ఖర్చులు పెరగడం, లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ఇంటిల్లపాది కష్టపడి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు.వ్యయ ప్రయాసలకు ఓర్చి అధిక పెట్టుబడులు పెట్టి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించని వ్యాపారులు కోరుతున్నారు. తాము నిత్యం పొదిలి పొగాకు బోర్డుకు రైతులు పొగాకు చెక్కులు తీసుకురావడం.సరైన ధర లేక వెనక్కి తీసుకుపోవడం పొగాకు రైతులకు పరిపాటిగా మారిందనీ లో గ్రేడ్ కు వ్యాపారులు కంటి తుడుపుగా ధరలు కల్పిస్తున్నారని, పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో బోర్డు అధికారులు విఫలమయ్యారని వారు తెలిపారు.పొగాకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమనీ కొండాయపాలెం పొగాకు రైతు ఆరికట్ల గోపాల్ తన గోడును వివరించారు.

## డిజైన్ స్లేట్ కార్మికుల కూలిరేట్లను వెంటనే పెంచాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(మే3): డిజైన్ స్లేట్ అండ్ మొజాయిక్ వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పారిశ్రామిక వాడ ఎస్టేట్ నందు జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, సిఐటియు టౌన్ కార్యదర్శి పి రూబెన్ పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ కార్మికులతో జరిగిన కూలీరేట్ల అగ్రిమెంటు కాల పరిమితి ముగిసిందని, నూతన ఒప్పందాన్ని చేసుకొని కూలి రేట్లు వెంటనే పెంచాలని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ప్రస్తుతం చెల్లిస్తున్న కూలీలు ఏమాత్రం సరిపోవటం లేదని ఆపరేటర్ కు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ 297 నుండి 371/- రూపాయలు పెంచాలని, హెల్పర్ కు రూ.294 నుండి రూ.367/ పెంచాలని స్పిట్టర్ కు రూ.320 నుండి 400/- కు పెంచాలని వారు డిమాండ్ చేశారు.క్యాలిబ్రేషన్  కార్మికులకు రూ 150 రూపాయలు నుండి రూ.187/- పెంచాలని, మొజాయిక్ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న కూలీలకు అదనంగా 25 శాతం పెంచాలని అన్నారు. కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, కార్మికులు  ప్రమాదాలు జరిగితే గాయం మానేవరకు మెడికల్ ఖర్చు, చట్టపకారం కూలీలు కార్మికులకు యజమానే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ డ్యూటీ చేసిన కార్మికులకు పారిశ్రామిక వాడలోని క్యాంటీన్ ఫుల్ భోజనం ధరను కార్మికులకు ఇవ్వాలని వారు యజమానులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఓనర్స్ అసోసియేషన్స్ కార్యాలయంలో నూతన అగ్రిమెంటు సంబంధించిన కూలి రేట్ల తో కూడిన నోటీసును అసోసియేషన్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. 14 రోజుల్లో లోపల కూలీలు పెంచకపోయినచో కార్మికులు ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని ఓనర్ అసోసియేషన్ వారికి నోటీస్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బాల శేషయ్య, టి రాములు వెంకటేశ్వర రెడ్డి, మాబు, యాకోబు, బాబు, స్వామి రమేష్ లక్ష్మయ్య, మల్లమ్మ నాగులు, అంజి, బ్రహ్మయ్య, తిరుపాలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 54వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్





అగ్నిన్యూస్,మార్కాపురం(మే3):శనివారం మార్కాపురంలోని కమల సీబీఎస్సీ స్కూలు గ్రౌండ్స్ లో 54వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ ఘనంగా ప్రారంభమయ్యాయి. కమల ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పవన్, లైన్స్ క్లబ్ చైర్మన్ రామకృష్ణ లు కలిసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.పాఠశాల చైర్మన్ పవన్ మాట్లాడుతూ గెలుపొందిన వారు ఉప్పొంగక, ఓటమి చెందిన వారు కృంగిపోకుండా ఉండాల న్నదే క్రీడారంగంలో నేర్పించిన గుణపాఠం అన్నారు. ఇందుకోసమే ప్రపంచ స్థాయిలో పోటీలు జరగటం ఓటమి గెలుపులను సమానంగా స్వీకరించటంతో విశ్వంలో క్రీడలపై ఇంత ప్రాముఖ్యత పెరిగింది అన్నారు.పోటీల్లో ప్రతిభ  కనబరిచిన క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకోవాలని క్రీడాకారులను కోరారు.లైన్స్ క్లబ్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూమార్కాపురంలో ఇటువంటి పోటీలు నిర్వహించడం మాకు సంతోషం కలిగిస్తుంది అన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహిస్తే తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామాంజనేయులు, జిల్లా హ్యాండ్ బాల్ సెక్రటరీలు రవికుమార్ శ్రీకాంత్ గణేష్ ,లక్ష్మణ్ మహబూబ్ బాషా, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి చంద్రశేఖర రావు, సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## మాజీ శాసన మండలి చైర్మన్
## మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ను కలిసిన తెదేపా నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 3): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ శాసన మండలి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ శనివారం మార్కాపురం పట్టణానికి విచ్చేశారు ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, పట్టణం లోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో వారితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఎమ్మెల్యే తో పాటు పలువురు మైనార్టీ నాయకులు కూడా కలిశారు.

## వాసవి అమ్మవారి జయంతి వేడుకలకు అన్నా కు ఆహ్వానం



అగ్నిన్యూస్,మార్కాపురం(మే3): స్థానిక జవహర్ నగర్ కాలనీలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ను,మార్కాపురం అమ్మవారిశాల నందు సోమవారం నుంచి ప్రారంభం అయ్యే అమ్మవారి జయంతి మహోత్సవాలకు  హాజరు కావాలని అలయ కమిటి కార్యదర్శి సూరె సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్, సభ్యులు కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవాల గురించి వివరించారు.




## జటిల సమస్యల పరిష్కారం మోడీకే సాధ్యం

- దశాబ్దాల బీసీల పోరాటానికి ప్రధాని ముగింపు చెప్పారు
- ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వీరభద్రాచారి

అగ్ని న్యూస్,ఒంగోలు (మే 3): భారత దేశానికి  దశాబ్దాలుగా సవాళ్ళు గా మారిన అనేక జటిలమైన సమస్యలు పరిష్కారంలో ప్రధాని నరేంద్రమోడీ విజయవంతంగా తనపాలన సాగిస్తున్నారని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకులు జి.వీరభద్రాచారి కొనియాడారు. శనివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రానున్న జనగణన లో కులగణన కూడా చేయాలన్న నిర్ణయం తీసుకున్న మోడీ ప్రభుత్వం అభినందనీయ మన్నారు.దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా బీసీలు సంఘటితమై ఉద్యమిస్తున్న అంశానికి నేడు ముగింపు చెప్పిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందన్నారు. జనాభాలో సగంగా, ఓటర్లలో సగంగా ఉన్న బీసీల ఆకాంక్ష నేడు కులగణనతో నెరవేరుతుందని అన్నారు.దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ బీసీలను విస్మరించిందని, అధికారంలో ఉన్నపుడు బీసీ కుల గణన పై నోరెత్తని రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నపుడు మాత్రం రంకెలు వేస్తున్నారని వీరభద్రాచారి ఎద్దేవా చేశారు. దేశంలో త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 369,రామ జన్మ భూమి, వక్ఫ్ సవరణ బిల్లు,నేడు బీసీ కులగణన లాంటి సమస్యలు పరిష్కారం ఆయన సంక్షేమ సమర్ధ పాలనకు అద్దం పడుతుందన్నారు. ప్రధాని మోడీపై పీసీసీ అధ్యక్షురాలు  వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, వెనక్కు  తీసుకోవాలన్నారు. బీసీ ప్రధాని గా బీసీ ల పురోగతి మోడీ తోనే  సాధ్యమని  వీర భద్రాచారి విశ్వాసం వ్యక్తం చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయం



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే3): రాచర్ల మండలంలోని శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి దేవాలయమునకు సాధారణ శనివారాల్లో దైవ దర్శనానికి వచ్చే భక్తుల కంటే ఎక్కువ మంది భక్తుల రావడం జరిగింది.స్వామి వారి తిరుణాల మహోత్సవ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఇంతటి స్థాయిలో భక్తులు రావడం ఇదే మొదటి వారం అని ఆలయ అర్చకులు వెల్లడించారు.ఎండల తీవ్రతను సైతం లెక్క చేయక భక్తులు ఆలయానికి వచ్చారని దేవస్థానం అధికారులు వెల్లడించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# అసంఘటిత కార్మికులు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలి





## గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్

అగ్నిన్యూస్,గిద్దలూరు(మే3):అసంఘటిత కార్మికులు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపు కార్డులు ఆర్థికంగా ఆదుకుంటాయని గిద్దలూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఏ ఓంకార్ అన్నారు.శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, చెడు అలవాట్లను విడనాడాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఒక్కరు అందుకోవాలని, ఏవైనా ఆటంకాలు కలిగితే సంబంధిత ప్రభుత్వ శాఖల వారిని సంప్రదించి అడ్డంకులు తొలగించుకోవాలని సూచించారు. క్రిమినల్ కేసులలో అరెస్ట్ కాబడిన వారిని పోలీసులు 24 గంటలలో న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధవని బాల బాలికలు ఇద్దరు సమానమేనని తెలిపారు. అసంఘటిత కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు సదరుకార్డుదారులను ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఖాదర్ వలీ మాట్లాడుతూ పంచాయతీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్ల అందరికీ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం జరిగిందని ప్రభుత్వం వారు అందిస్తున్న అమ్మవారి ప్రధానమంత్రి పథకాలకు అర్హులని తెలిపారు వారికి ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలు వాటి ఫలాలు అందుతున్నాయని జడ్జికి తెలియజేశారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ ఐ. శ్రీనివాసులు, మేనేజర్ బి.వి.రంగారావు, అసిస్టెంట్ ఇంజనీర్ కే పోర్షియా, ఆర్ ఐ షేక్ టపా ఖాదర్ వలీ, ప్యానల్ న్యాయవాది ఎం పిచ్చయ్య, వి బాలకృష్ణ, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# కుమారుని వివాహానికి ఎమ్మెల్యే తాటిపర్తిని ఆహ్వానించిన షంషేర్ అలీ బేగ్



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే3): తన కుమారుడి వివాహం సందర్భంగా మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షంషేర్ అలీ బేగ్, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి వివాహానికిఆహ్వానించారు. ఈయనతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెన్నా హనుమా రెడ్డి కూడా ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.



## సైబర్ నేరాల గురించి అవగాహన అవసరం



### - ఎస్ఐ డాక్టర్ రాజమోహన్

అగ్ని న్యూస్,మార్కాపురం (మే 3) : పట్టణం లోని ఇందిరమ్మ కాలనీ ప్రజలకు శనివారం పట్టణ టు టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జీవించే ప్రజలు, సమాజంలోని చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి ఒక్కరి వ్యక్తిగత బాధ్యతగా భావించాలని తెలిపారు.అప్పుడే సమాజం లోనీ నేరాలను అరికట్టడంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనగలరని అన్నారు. నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజలు కీలకం కావాలని సూచించారు. సమాజానికి హానీ కలిగించే సైబర్ క్రైమ్ మోసాలు, మత్తు పదార్థాల వాడకం, అక్రమంగా బెల్ట్ షాపుల నిర్వాహన, బెట్టింగ్ యాప్, వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా, పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు. ఎస్ఐ వెంట ఎఎస్ఐ అల్లావుద్దీన్ తదితరులు ఉన్నారు.


## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన సయ్యద్ సాదిక్



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 3): జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముస్లిం సమాజాన్ని ఉగ్రవాదులు అన్నారని వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని జనసేన ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాదిక్ మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సమాజాన్ని పవన్ కళ్యాణ్ ఉగ్రవాదులుగా అన్నారనే దుష్ప్రచారాన్ని వైసిపి కోవర్ట్ నాయకులు పనిగట్టుకొని మరి ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.పవన్ కళ్యాణ్ సనాతన ధర్మానికి కట్టుబడిన వ్యక్తి అయినప్పటికీ పరమతాలను ఎప్పుడూ కూడా అగౌరవ పరచే ప్రవర్తనలేదని తెలిపారు.అమాయకమైన ముస్లిం ప్రజలపై వైసిపి నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు.ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తే సహించేది లేదని అన్నారు.ముస్లిం వ్యక్తిగా గత 17 ఏళ్ల నుండి పవన్ కళ్యాణ్ దగ్గర రాజకీయ ఓనమాలను నేర్చుకున్నానని,ఆయన ఒక మతానికే కట్టుబడే వ్యక్తి అయితే నా రాజకీయ జీవితం 17 ఏళ్ల క్రితమే అంతరించిపోయేదని తెలిపారు. పవన్ కళ్యాణ్ అన్ని మతాలను సమానంగా చూస్తారని తెలియజేశారు. తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో చిన్న కాసిం, సోను, రమేష్, పాపయ్య, చందు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం(మే 3 ): మండలం లోని బోడపాడు గ్రామంలో టీడీపీ మండల యూత్ అధ్యక్షుడు బొగ్గు శేఖర్ రెడ్డి కుమార్తెల ఓణీల ఫంక్షన్ లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని, చిన్నారుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పోలేరమ్మ గుడి చైర్మన్ దొడ్డ రవి, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, సప్తగిరి చెన్నారెడ్డి, చందలూరు చెన్నారెడ్డి, గఫార్, ఒంటెద్దు రంగారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.







# ప్రతి కార్యకర్త కు అండగా ఉంటా

**మొదటి పేజి తరువాయి ..**

నియోజక వర్గంలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో వైయస్సార్సీపీ శ్రేణుల మీద దాడులు జరుగుతున్న మాట వాస్తవమే అని అలాగే వైసిపి కార్యకర్తలను కూటమి ప్రభుత్వం నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తెలుసన్నారు. ఇప్పటికే ఈ విషయమై జిల్లా అధికారులతో సైతం సంప్రదించినట్లు ఆయన పేర్కొన్నారు. కోటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఇక భవిష్యత్తు మాకు లేదు అన్న రీతిలో అవినీతి అరాచకాలకు పాల్పడుతున్నట్లు ఆయన వివరించారు. గత ప్రభుత్వం కులాలు పార్టీలు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తే ప్రస్తుత ప్రభుత్వం వీరు మన పార్టీ వారు కాదంటూ అడ్డగోలుగా వారి ఫలాలను తొలగించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే అన్నారు. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం చేయని తప్పిదాలను ప్రభుత్వం అనుమతితోనే ఆయా ప్రాంతాలలోని ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇటువంటి అరాచక కార్యక్రమాలకు పాల్పడుతూ వారి ఉసురు పోసుకుంటున్నట్లు వివరించారు.పండు ముదుసలుల పెన్షన్లను ఎందుకు తొలగించారో ఎవరికి తెలియని విషయం అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో అవినీతి పూర్తిస్థాయిలో ఉందని, పైసలిస్తే ఎటువంటిపనులైన చేయడానికి స్థానిక నాయకులంతా సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అందుకు స్థానిక అధికారులు సైతం మీ వెంట మేమున్నామంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనీ అన్నారు. ఐదేళ్లకోమారు నాయకులు వస్తున్నారు పోతుంటారు. కానీ ఉన్నత విద్యలు అభ్యసించి ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించవలసిన అధికారులు సైతం స్థానిక నాయక గణానికి జీ హుజూర్ అంటూ వారి అడుగులకు మడుగులొత్తడం నిజంగా దారుణంగా ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లతో మారి చుట్టపు చూపుగా వచ్చే నాయకులను ఆదరిస్తూ న్యాయబద్ధంగా అర్హులకు న్యాయం చేయవలసిన అధికార యంత్రాంగం ఇలా చేయటం మంచి పద్ధతి కాదు. అటువంటి అధికారులే ఆత్మ విమర్శ చేసుకోవాలని తెలిపారు.నియోజకవర్గంలో కొందరు అధికారులు పూర్తిస్థాయిలో అధికార పార్టీ నాయకులకు (ముఖ్యంగా కూటమి నాయకులకు) దాసోహం అనడం ప్రజలు వారు చేస్తున్న తప్పిదాలను విమర్శిస్తున్న పట్టించుకోకపోవడం అది ఎవరికి సిగ్గుతనంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజల వెంట వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానని ఇందులో ఎటువంటి అపోహ లేదన్నారు. వారి సమస్యలను తమ సమస్యలు వల్లే భావించి ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన మండలాల కు చెందిన నాయకులు కార్యకర్తలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, కొప్పర్తి చినఓబుల రెడ్డి లతో పాటు ఐదు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)